keratam.in www.digital.keratam.in

కెరటం

డిజిటల్ విప్లవం

ఆదివారం, 25 డిసెంబర్ 2022 పేజీలు : 08

క్రిస్మస్ శుభాకాంక్షలు

టీఎస్ ఆర్టీసీ పరిరక్షణే

ప్రభుత్వ ధ్యేయం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

టి.ఎస్.ఆర్టీసీ బాగుండాలనే ఆకాంక్షతో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని విధాలుగా తన వంతు సహకారం అందిస్తున్నారని, ఈ మేరకు బడ్జెట్‌లో ప్రణాళిక కింద రూ.1500 కోట్లు, ప్రణాళికేతర కింద మరో రూ.1500 కోట్లు కేటాయించి ప్రభుత్వం ఆదుకుందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. ప్రయాణీకుల సౌకర్యార్థం అత్యాధునిక హంగులతో అందుబాటులోకి తీసుకొచ్చిన టి.ఎస్.ఆర్టీసీ కొత్త సూపర్ లగ్జరీ బస్సుల ప్రారంభోత్సవం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై శనివారం ఘనంగా జరిగింది. ఈ కొత్త సూపర్ లగ్జరీ బస్సులను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు %ాజ% సంస్థ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ గారు, మేనేజింగ్ డైరెక్టర్ వి.సి.సజ్జనర్ గారితో కలిసి లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ బస్సుల్లో ప్రయాణికులకు కల్పిస్తున్న సదుపాయాలను మంత్రి పరిశీలించారు. సూపర్ లగ్జరీ బస్సు ప్రత్యేకతలను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన 51 బస్సులతో కలిపి దాదాపుగా 760 కి పైగా బస్సులు రాబోయే 3 నెలల కాలంలో అందుబాటులోకి రాబోతున్నాయని అన్నారు. వివరాలు **లోపలిపేజీలో**

వనం నాగయ్య, కెరటం న్యూస్, బ్యూరో
9441877695, 7981695802